

2 లో..

భువనగిరి పట్టణంలో ప్రారంభమైన ఉర్సు ఉత్సవాలు



జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి


సోమవారం 3 నవంబర్ 2025 పేజీలు : 14


## స్నేహితుని కుటుంబానికి 50వేల సాయం

**భూదాన్ పోచంపల్లి, నవంబర్ 02 (ప్రజాజ్యోతి)**

తమతో పాటు పదవ తరగతి వరకు చదువుకున్న మిత్రుడు చెక్క రమేష్ ఇటీవల పాముకాటుకు గురై మరణించడంతో తన కుటుంబానికి అండగా ఉండాలని తలచి తన స్నేహితులు 2004-2005 బ్యాచ్



ఆదివారం రోజున భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని రమేష్ స్వగృహంలో సతీమణికి 50,000 రూపాయలు అందచేయడం జరిగింది. వారిలో కొంగరి కిషోర్, నల్లగంటి ప్రకాష్, బూడిద హరిక్రాంత్, గుండ్ల మహేష్, చౌదరిమెట్టు కిషోర్ చారీ, చింతల కుమార్, మునుకుంట్ల కిరణ్, బొంగు కిరణ్, సురేపల్లి వెంకటేశ్వర్లు, దుబ్బాక గణేష్, గోదాస్ శంకరయ్య ఉన్నారు.

## జనగణన ముందస్తు కార్యక్రమాన్ని జాగ్రత్తగా

# నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ నవంబర్ 02(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

జనగణన కార్యక్రమంలో భాగంగా తిప్పర్తి మండలం లో నిర్వహించనున్న 2027- జనగణన ముందస్తు కార్యక్రమాన్ని జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ లను ఆదేశించారు. 2027 జనాభా లెక్కల సేకరణ లో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో 3 ప్రాంతాలలో ముందస్తు గణన కార్యక్రమాన్ని పైలట్ పద్ధతిలో చేపట్టేందుకు ఎంపిక చేయగా, పట్టణ ప్రాంతంలో జిహెచ్ఎంసి, గ్రామీణ ప్రాంతంలో నల్గొండ జిల్లాలోని తిప్పర్తి మండలం, గిరిజన ప్రాంతంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలు ఉన్నాయి. ఇందులో భాగంగా తిప్పర్తి మండలంలోని మామిడాల, ఇండ్లూరు, సర్వారం, తిప్పర్తి, జంగారెడ్డి గూడెంలలో జనగణన చేయనున్నారు. ఇందుకుగాను 35 మంది ఎన్యుమరేటర్లు, 6 మంది సూపర్వైజర్లకు ఉద్దేశించి తిప్పర్తి రైతు వేదికలో ఆదివారం నుండి 3 రోజులపాటు నిర్వహించే శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదివారం ప్రారంభించారు.....మిగతా 2లో



2 లో..

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

## బిజెపి పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

నార్కట్ పల్లి, నవంబర్ 2( ప్రజా జ్యోతి ): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రజలను ఆరు గ్యారెంటీ ల, మహిళలకు 2500 రూపాయలు, కళ్యాణ లక్ష్మి పథకం కింద తులం బంగారం, విద్యార్థులకు ఉచిత విద్య, అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధానిపై ముఖ్యమంత్రి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ ఆదివారం బస్ స్టాండ్ ఆవరణలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో నడింపల్లి శ్రవణ్ కుమార్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు మునుకుంట్ల గణేష్, నోముల రాజు, ప్రధాన కార్యదర్శులు అక్కెనపల్లి సత్తయ్య, శ్రీకాంత్, సీనియర్ సిటిజన్ పాల్వాయి భాస్కరరావు, తోటకూరి శివకుమార్, పాలకూరి రమేష్, బుల్లెద్దు రామలింగం, దినేష్ పాల్గొన్నారు.



## అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద వితరణ



**అనంతగిరి, నవంబర్ 02 (ప్రజాజ్యోతి)**

అనంతగిరి మండలం పాలవరం గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ బెల్లంకొండ రవి మౌనిక దంపతులు ఆదివారం తమ వివాహ వార్షికోత్సవం పురస్కరించుకొని 70 మంది అయ్యప్ప మాలదారులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. అత్యంత నిష్టతో అయ్యప్ప మాల ధరించిన స్వాములకు అన్న పసాద వితరణ కార్యక్రమం వివాహ వేడుక రోజు ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందని ఎన్ఆర్ఐ రవి తెలిపారు. అనంతరం గురు స్వాములకు సన్మానం చేసి ఆశీస్సులు తీసుకున్నారు. గ్రామ ప్రజల ఆశీస్సులతో ఎన్ఆర్ఐ రవి ఫౌండేషన్ ద్వారా కూడా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని భవిష్యత్తులో కూడా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు.

# ఎన్నికైన సొసైటీ నూతన కమిటీ

## సొసైటీ నూతన చైర్మన్ గా చనగాని పురుషోత్తం గౌడ్

గరిడేపల్లి,నవంబర్ 2,(ప్రజా జ్యోతి):

మండలంలోని కీతవారిగూడెం గ్రామంలో కల్లుగీత కార్మిక సంఘం సొసైటీ ఎన్నికలు శాంతియుత వాతావరణంలో ఏకగ్రీవంగా నిర్వహించారు.ఈ ఎన్నికల్లో చనగాని పురుషోత్తం గౌడ్‌ను సొసైటీ చైర్మన్‌గా ఎన్నుకున్నారు. ఎన్నికల అనంతరం నూతన చైర్మన్ చనగాని పురుషోత్తం గౌడ్ మాట్లాడుతూ కల్లుగీత కార్మికులు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారనీ తెలిపారు.వారి జీవన స్థాయి అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉంది అన్నారు.సొసైటీ ద్వారా కల్లుగీత కార్మికులకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు,బీమా ప్రయోజనాలు, భద్రతా పరికరాలు,తాటి ఈత చెట్ల సంరక్షణ వంటి అంశాలపై దృష్టి సారిస్తామని తెలిపారు.ఈ వృత్తికి గౌరవం పెరిగే విధంగా పనిచేస్తాం అని



తెలిపారు.వైస్ చైర్మన్‌గా మండవ నాగేశ్వరరావు గౌడ్,ప్రధాన కార్యదర్శిగా నర్సింగ్ వెంకటేశ్వర్ల గౌడ్,సొసైటీ డైరెక్టర్లుగా గుండు రమేష్ గౌడ్,గుండు వీర బాబు గౌడ్,తెల్లబాటి ఎర్రయ్య గౌడ్, పెండం వీరస్వామి గౌడ్,దొంతగాని అంజయ్య గౌడ్,నర్సింగ్ వీరాంజి గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికైనప్పుడు తెలిపారు.ఎన్నికల కార్యక్రమంలో తుమ్మల సైదయ్య,పోలంపల్లి ఆనందబాబు,మామిడి వెంకటేశ్వర్లు,అమరగాని బక్కయ్య, బొల్లెపల్లి శ్రీనివాస్,గుండు రాంబాబు గౌడ్,యువజన సంఘం నాయకులు,గ్రామసు _లు,సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి పట్టణంలో ప్రారంభమైన ఉర్సు ఉత్సవాలు

### పట్టణం లో ని గంజ్ మస్జిద్ ఆవరణలో గల దర్గా హజ్రత్ ఖుత్బుద్దీన్ ఔలియా,సిరాజ్ ఉల్ ఔలియా గ్రంధం ఊరే గింపు



భువనగిరి,నవంబర్ 2

(ప్రజాజ్యోతి(తేదీ 2/11/2025 ఆదివారం,నాడు భువనగిరి పట్టణంలోని మైమన్ మస్జిద్ గంజ్ ఆవరణలో,గల దర్గా హజరత్ ఖుత్బుద్దిన్ ఔలియా,సిరాజ్ ఉల్ ఔలియా గారి గ్రంథం ఊరేగింపు ఘనంగా నిర్వహించారు.సాయంత్రం 6 గంటలకు,ప్రత్యేక ప్రార్థనలతో ప్రారంభం అయిన గ్రంథం ఊరేగింపు కల్మే షరీఫ్ నాతే షరీఫ్ ధార్మిక పాఠాలుపాటిస్తూ గ్రంథం ఊరేగింపు కొనసాగింది. దర్గాలో చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్య క్రమంలో మజీద్ కమిటీ అధ్యక్షుడు,దర్గా ముత వల్లి అమీన్ మైమన్.హనీఫ్ మైమన్,వక్ఫ్ ప్రొటెక్షన్ కమెటీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఎండీ ఇంతియాజ్ అహ్మద్,ఖాజా బషీరొద్దీన్ ఫారోఖ్,ఇబ్రహీం బియబాని ఎండీ,నజీర్,ఎండీ తాహేర్ గౌరీ ఎండీ ఇస్తియాక్ అహ్మద్ఎండీ శోఏబ్,ఎండీ ఇస్మాయిల్ ఎండీ అబ్రార్ ఇసాఖ్ గులాం హుస్సేన్,ఎండీ ఫారోఖ్ ఎండీ మాజ్, వసీమ్ పాల్గొన్నారు.

## వినయశ్రీ బాలల కథల పుస్తకావిష్కరణ

వలిగొండ నవంబర్ 02(ప్రజాజ్యోతి ప్రతినిధి)

మండలకేంద్రానికి చెందిన ప్రముఖ కవి రెబ్బ మల్లికార్జున్ రాసిన వినయశ్రీ బాలల కథల పుస్తకాన్ని స్థానిక గాయత్రి ఉన్నత పాఠశాలలో ఆదివారం ప్రముఖ సాహితీవేత్త పాలకుర్తి రామమూర్తి చేతుల మీదుగా పుస్తకావిష్కరిచారూ.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినయశ్రీ కథల పుస్తకం, నీతి ముత్యాలసరమని, ఇందులో పిల్లలకు ఒక నీతిని తెలిపి వారి ప్రవర్తనలో మార్పు తేగల శక్తి కలిగి ఉన్నాయని, పిల్లలు కథల యొక్క నీతిని తెలుసుకుంటేనే




మంచి రీతిగా బతుకుతారనే సూక్తిని నిజం చేస్తూ, బంగారు భవితవున్న బాలలకు నీతిని అందించాలన్న తపనతో వినయశ్రీ కథలను అందించిన ఘనుడు రెబ్బ మల్లికార్జున్ అని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రచయితల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డాక్టర్ పోరెడ్డి రంగయ్య, శ్రీమతి బండారు జయశ్రీ, ఆత్మీయ భారతి సంస్థ అధ్యక్షులు వాకిటి రాంరెడ్డి , డా.దాసోజు జ్ఞానేశ్వర్, బోగోజు గోవర్ధన చారి, పాలకూర్ల వెంకటేశం, పోకల జనాభాయి, రెబ్బ కృష్ణమూర్తి రాములమ్మ, పాఠశాల ఉపాధ్యాయ బృందము, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన: ఎస్సీ కాలనీ



చండూరు నవంబర్ 2 (ప్రజా జ్యోతి)

చండూరు మండలం కస్తాల గ్రామంలోని ఆకారపు యాదమ్మ – మల్లయ్య వారు అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన ఎస్సీ కాలనీ వారు క్వింటాల్ బియ్యం వంట సరుకులు అందజేసి ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆకారపు శ్రీకాంత్ మొండి కత్తి పరమేశ్ ఆమలూరి రవి కుమార్ ఆకారపు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

పెన్ పహాడ్ నవంబర్ 2(ప్రజా జ్యోతి):

మండల పరిధిలోని నాగుల పహాడ్ గ్రామానికి చెందిన రాయిలి వెంకమ్మ గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన ఆమె కుటుంబ సభ్యులను కాంగ్రెస్ నాయకులు పరామర్శించి రాయలి సోములు కుటుంబానికి నాగులపాడు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు రాయలి ఎంకమ్మ ఆమె దశదిన పెద్ద కర్మకు ఒక కింట బియ్యం అందజేయడం జరిగినది ఈ కార్యక్రమములో కాంగ్రెస్ నాయకులు నారాయణ కృష్ణారెడ్డి, ఏపూరి నాగేష్, మీసాల సోమయ్య, మీసాల ఇంద్రయ్య, మీసాల నాగరాజు, ఆడెపు మహేష్ ,మామిడి మల్సురు, కామన్ల ఎల్లయ్య, రాయలి లక్ష్మయ్య, బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జనగణన ముందస్తు కార్యక్రమాన్ని జాగ్రత్తగా నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం ఆమె మాట్లాడుతూ మొదటి సారిగా డిజిటల్ పద్ధతిలో జనగణన నిర్వహిస్తున్నందున ఎలాంటి తప్పులు లేకుండా నిర్వహించాలని, క్షేత్రస్థాయిలో ఏవైనా సమస్యలు వస్తే రాష్ట్ర స్థాయికి





ఈ సమస్యలను తీసుకువెళ్లడం ద్వారా సరిచేసుకునేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. ఈ ముందస్తు జనగణన కార్యక్రమంలో భాగంగా ఈ నెల 10 నుండి 15 వరకు పైన పేర్కొన్న 5 గ్రామాలలో ఎన్యుమరేటర్లు ఇండ్లకు వెళ్లి మొబైల్ యాప్ లో ఇండ్లను మ్యాపింగ్ చేయడం జరుగుతుంది. అనంతరం



ఈనెల 15 నుండి 30 వరకు ఇంటింటికి వెళ్లి నిర్దేశించిన ప్రొఫార్మాలో డిజిటల్ విధానంలో జనాభా లెక్కలను పూర్తి వివరాలతో సేకరించడం జరుగుతుంది. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, రాష్ట్ర గణాంక శాఖ జెడి లాజరస్, నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రామకృష్ణ తదితరులు ఉన్నారు.

# సంగెంలో గుప్త నిధుల తవ్వకాల కలకలం

## సుమారు నాలుగు అడుగుల లోతు గుంతను తవ్వి పూజలు చేసిన గుర్తుతెలియని వ్యక్తులు....





**తుంగతుర్తి, నవంబర్ 2,(ప్రజా జ్యోతి):**

మండల పరిధిలోని సంగెం గ్రామంలో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు గుప్త నిధుల కోసం తవ్వకాలు జరిపినట్లు ఆదివారం గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఎస్సీల సమాధుల వద్ద రెండు రాతి గుండ్ల మధ్యలో వ్యక్తులు నిమ్మ కాయలు కోసి, కొబ్బరికాయలు కొట్టి, పసుపు కుంకుమ చల్లి పూజలు చేసిన తర్వాత తవ్వకాలు జరిపినట్లు తెలియజేస్తున్నారు. సుమారు నాలుగు అడుగుల లోతు గుంతను తవ్వారు. అధికారులు, పోలీసులు విచారణ చేపట్టి తవ్వకాలకు పాల్పడిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలి: తాటికొండ సీతయ్య

**తుంగతుర్తి, నవంబర్ 2,(ప్రజా జ్యోతి):**



అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించి ప్రభుత్వం ఆదుకోవాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల పరిధిలోని బండరామారం గ్రామంలో తుఫాన్ ప్రభావంతో మునిగిన, నేలకొరిగిన రైతుల వరి పొలాలను పరిశీలించి మాట్లాడారు. రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంట చేతికొచ్చే సమయంలో వర్షం పడడంతో రైతాంగం తీవ్రంగా నష్టపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే సంబంధిత వ్యవసాయ అధికారులకు ఆదేశాలిచ్చి సర్వే చేయించి వరి పంటకు ఎకరాకు రూ.25వేల చొప్పున, వాణిజ్య పంటలైన పత్తి, మిర్చి రైతులకు ఎకరాకు రూ.50వేల చొప్పున నష్టపోయిన రైతులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే నోటికాడికి వచ్చిన పంటను ఐకేపీ కల్లాల్లో పోస్తే వర్షానికి తడిసి మొలకెత్తుతున్న కాంటాలు ప్రారంభించడానికి అధికారులు నిర్లక్ష్యం వహించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఐకేపీ కేంద్రాల్లో వడ్లను తేమ శాతంతో సంబంధం లేకుండా కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లించి రైతాంగాన్ని ఆదుకోవాలన్నారు. వరదకు వాగులు ఉప్పొంగి పలు గ్రామాల్లో రాకపోకలకు ఇబ్బంది అయ్యే విధంగా రోడ్లు తెగి పోవడం, గుంటల ఏర్పడడం జరిగిందని అలాంటి వాటిని ఎమ్మెల్యే పంచాయతీ రాజ్ అధికారులతో సమీక్ష చేసి వెంటనే మరమ్మతులు చేయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆకారపు భాస్కర్, కొల్లూరి మహేందర్, రేగటి ఎల్లయ్య, జటంగి బక్కయ్య, ఆకారపు రమేష్, కొల్లూరి లింగయ్య, కోరుకొప్పుల ఉప్పలయ్య, జటంగి బక్కయ్య, గడ్డం సూరయ్య, కోటమర్తి సైదులు పాల్గొన్నారు.

# గుజ్జ గ్రామ కల్లుగీత సహకార సంఘం అధ్యక్షునిగా గంగాదేవి నరసింహ



**సంస్థాన్ నారాయణపురం,**

నవంబర్ 02, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండలం గుజ్జ గ్రామ కల్లుగీత సహకార సంఘం నూతన అధ్యక్షునిగా గంగాదేవి నరసింహ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం పాలకవర్గం ఎన్నికలను కో-ఆపరేటివ్ ఇన్స్పెక్టర్ కే దశరథ నిర్వహించారు. ఉపాధ్యక్షునిగా చాడ నరసింహ, కార్యదర్శిగా బొమ్మగొని శంకరయ్య, పాలకవర్గ సభ్యులుగా అనంతుల పెంటయ్య, చాపల యాదయ్య, దోటి రాములు, గంగాదేవి కుమార్, గంట గోపాల్, చాపల రాములు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలం

## - సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు

**భూదాన్ పోచంపల్లి, నవంబర్ 02 (ప్రజాజ్యోతి)**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో పూర్తి విఫలమయ్యాయి అని సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు అన్నారు. ఆదివారం రోజున భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో సిఐటియు మండల మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు ప్రభుత్వం ద్వారా వచ్చే సంక్షేమ పథకాలు అందించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిరంగంలో పనిచేస్తున్న కార్మికులందరికీ ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలను కల్పించి ప్రతి కార్మికునికి కనీస వేతనం 26 వేల రూపాయలను చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మంచాల మధు, వడ్డేపల్లి యాదగిరి, కొమ్ము బాబు, బుగ్గ లక్ష్మయ్య, అంజమ్మ, గాలయ్య, వెంకటేష్, నరసింహ, సాలమ్మ, తదితరులు పాల్గొన్నారు.




# ధర్మ సమాజ పార్టీ కమిటీ ఎన్నిక

**మునుగోడు, నవంబర్,02, (ప్రజా జ్యోతి)**



మునుగోడు మండల కేంద్రంలోని ధర్మ సమాజ్ పార్టీ అవగాహన సమావేశాన్ని ఏర్పాటు చేసి నల్గొండ జిల్లా ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షుడు తలారి రాంబాబు ఆధ్వర్యంలో ధర్మ సమాజ్ పార్టీ మండల కమిటీని ఎన్నికోవడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ నల్గొండ జిల్లా అధ్యక్షుడు రాఘవేంద్ర మరియు యాదయ్య పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో అధ్యక్షుడిగా బుడిగపాక లింగస్వామి , ఉపాధ్యక్షులు, బొజ్జ సైజులు ,ప్రధాన కార్యదర్శి పందుల పాండు, కార్యదర్శులు కూరపాటి లక్ష్మయ్య, దండు వినయ్, కోశాధికారి రాస మల్ల కృష్ణయ్య, మండల కమిటీ సభ్యులు, అందుగుల నాగరాజు,, లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు

# అవ్వ నవీన్ యాదవ్ కు ఓటు ఇవ్వు : ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి

**హాలియా,నవంబర్2(ప్రజా జ్యోతి)**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వల్లాల నవీన్ యాదవ్ కు మద్దతుగా నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి ఆదివారం ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా యూసుఫ్ గూడా లో ఇంటింటి ప్రచారంలో ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ గత 10 ఏళ్ళు రాష్ట్రాన్ని దోచుకున్న తీరు ప్రజలకు వివరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి అన్నారు,పేదల కోసం కాంగ్రెస్ పార్టీ ఉచితంగా సన్న బియ్యం,200 యూనిట్లు ఉచిత విద్యుత్,రూ.500 కె గ్యాస్ సిలిండర్,మహిళలకు ఉచిత రవాణా కాంగ్రెస్ పార్టీ అందిస్తుందని తెలిపారు.జూబ్లీహిల్స్ అభివృద్ధి కోసం హస్తం గుర్తుపై ఓటు వేసి నవీన్ యాదవ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో అయన వెంట అనుమల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకట్ రెడ్డి, ఎడవల్లి నరేందర్ రెడ్డి,చింతల చంద్రారెడ్డి,రావుల శ్రీనివాస్ యాదవ్,రాజేందర్ రెడ్డి,పొదిల కృష్ణ,మజహర్ మొహినుద్దీన్, జగన్,మార్కెట్ డైరెక్టర్ గౌస్, నకిరేకంటి సైదులు మాదిగ, భానుచందర్ రెడ్డి,గుర్రం అమరేందర్ రెడ్డి,సింగారపు నగేష్,పోలే మధు,అంజి, విగ్నేష్,లింగారెడ్డి,రజిని తదితరులు పాల్గొన్నారు.



# నవ సమాజ నిర్మాణంలో యువతనే కీలకం

**వలిగొండ నవంబర్ 02(ప్రజాజ్యోతి ప్రతినిధి)**

నవ సమాజ నిర్మాణంలో యువతనే కీలకం అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ జహంగీర్ అన్నారు.ఆదివారం స్థానిక శివశక్తి ఫంక్షన్ హాలులో నిర్వహించిన కమ్యూనిస్ట్ యువత సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో వామపక్ష పార్టీలు, సిపిఎం పార్టీల ఆధ్వర్యంలో పాలిస్తున్న కేరళ ప్రభుత్వం దేశంలోనే పేదరికం లేకుండా నిర్మూలించి ఏకైక రాష్ట్ర కేరళ అని అన్నారు.దేశంలో 11 సంవత్సరాలు పాలించిన బిజెపి పార్టీ మతోన్మాద, పెట్టుబడిదారి, తిరోగమన భావాలతో దేశ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని అన్నారు.దేశంలో బీజేపీ పార్టీ మతోన్మాద విధానాలను అనుసరిస్తూ యువతను తప్పుదారి పట్టిస్తోందని, నవసమాజ నిర్మాణంలో యువత పాత్ర కీలకమైందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, సిఐటియు రాష్ట్ర నాయకులు గణపతి రెడ్డి,పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు,సిపిఎం




మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు వాకిటి వెంకటరెడ్డి, కవిడే సురేష్, వేముల నాగరాజు, ధ్యానబోయిన యాదగిరి, మైసొల్ల నరేందర్, కల్యారి రామచందర్,దుబ్బ లింగం, కళ్లెం సుదర్శన్ రెడ్డి,గర్దాసు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం



**గరిడేపల్లి,నవంబర్ 02(ప్రజా జ్యోతి):**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిజెపిపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా గరిడేపల్లిలో ఆదివారం మండల బిజెపి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశభక్తి,సత్యం, ప్రజాస్వామ్య పరిరక్షణకై పాటుపడుతున్న బిజెపి పార్టీపై అనుచిత వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు.పాకిస్తాన్ పేరుతో అనవసరమైన,అబద్ధపు ఆరోపణలు చేయటం ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న రేవంత్ రెడ్డికి సరైనది కాదన్నారు. బిజెపి జిల్లా అధ్యక్షురాలు జిల్లా శ్రీలత రెడ్డి ఆదేశాల మేరకు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు చిత్తలూరు సోమయ్య, జనగల శ్రీనివాస్,నర్సింగ్ అంజయ్య,మండల పార్టీ ఉపాధ్యక్షులు మేకపోతుల ప్రసాద్, ప్రధాన కార్యదర్శి కాంపాటి రాజు, నాయకులు నర్సింగ్ నాగ సైదులు, వాళ్ల నరేష్,బొమ్మ బాలకృష్ణ, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో పాడి ఆవు మృతి

**రాజాపేట, నవంబర్ 2, (ప్రజా జ్యోతి)**

రాజాపేట మండలం నర్సాపురం గ్రామానికి చెందిన రైతు నీల



నరసింహులుకు సంబంధించిన పాడి ఆవు ఆదివారం విద్యుత్తు షాక్ కు గురై మృతి చెందింది.విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ వద్ద ఈ సంఘటన జరగగా సుమారు లక్ష రూపాయల విలువైన ఆవు చనిపోయిందని గ్రామస్తులు చెప్పారు. పాడి ఆవు పైనే జీవనాధారం కొనసాగిస్తున్న రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.

## అదృశ్యమైన వ్యక్తి మృతి

**చింతలపాలెం నవంబర్ 2 (ప్రజా జ్యోతి)**

: చింతలపాలెం మండలం శోభనాద్రిగూడెం గ్రామానికి చెందిన మేడతి ఆంజనేయులు (36) అదృశ్యమైన ఘటన విషాదాంతం చోటు చేసుకుంది. ఎస్సై ఎన్ సందీప్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం, ఆంజనేయులు గత నెల 30న కోదాడకు వెళ్తున్నట్లు చెప్పి ఇంటి నుంచి బయలుదేరి వెళ్లిన తర్వాత తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు గాలించినా ఎటువంటి సమాచారం లభించకపోవడంతో, భార్య మేడతి రాజ్యలక్ష్మి చింతలపాలెం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు కొనసాగించారు. మట్టపల్లి బ్రిడ్జి సమీపంలో ఆంజినేయులు ద్విచక్ర వాహనం, చెప్పులు కనిపించడంతో కృష్ణా నది పరిసరాల్లో గాలింపు చర్యలు ప్రారంభించారు. ఈ క్రమంలో పాత కిష్టాపురం పుష్కర ఘాట్ సమీపంలో మత్స్యకారులు మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు కుటుంబ సభ్యుల సహకారంతో ఆ మృతదేహం అదృశ్యమైన ఆంజినేయులదేనని గుర్తించారు. పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. ఈ సంఘటనతో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.




## అప్పుల బాధ భరించలేక వ్యక్తి ఆత్మహత్య

**రాజాపేట, నవంబర్ 2, (ప్రజా జ్యోతి)**

రాజాపేట మండలం కుర్రారం గ్రామానికి చెందిన మాచర్ల వెంకటేశం (43) అప్పుల భాధలు భరించలేక మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడు వెంకటేష్ భార్య మాచర్ల సుమలత ఆదివారం పోలీస్ స్టేషన్ లో చేసిన ప్రకారం ఎస్సై అనిల్ కుమార్ వివరాలు చెప్పారు. ఈనెల 1వ తేదీన తన భర్త వెంకటేష్ ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగుల మందు తాగినట్లు, ఇది గమనించిన వెంకటేష్ తల్లి ఆగు రాములమ్మ చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించగా గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు చెప్పారు. తనకున్న అప్పుల వల్ల మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నట్లు భార్య ఫిర్యాదు మేరకు ఎస్సై అనిల్ కుమార్ కేసు నమోదు చేశారు.





## మందుబాబుల వీరంగం..ఇద్దరికీ గాయాలు

ఎక్సైజ్ అధికారుల నిర్లక్ష్యమే కారణమంటున్న ప్రజలు

రాజాపేట, నవంబర్ 2,

(ప్రజా జ్యోతి) మండలంలోని పొట్టిమర్రి అరుణాచల వైన్స్ సిట్టింగ్ రూం మద్యం తాగిన వ్యక్తులు వీరంగం సృష్టించారు. తప్ప తాగిన మైకంలో వైన్స్ ముందున్న ఫాస్ట్ ఫుడ్ నడుపుకుంటున్న సందీప్ తో గొడవకు దిగి చితకబాదారు. అదేవిధంగా గొడవలో జోక్యం చేసుకున్న మరో చల్లూరు వ్యక్తిని సైతం కొట్టి గాయపరిచారు. వారంతా తప్ప తాగి ఉండడంతో గొడవను అదుపు చేయడానికి వెళ్లిన వారిపై కూడా దాడికి పాల్పడ్డారు. చుట్టుపక్కల వారు గుమి గూడడంతో మందుబాబులు పరారయ్యారు. దాడికి పాల్పడిన వారు ఏ గ్రామానికి చెందినవారు తెలియ రాలేదు. గత కొన్ని రోజులుగా వైన్స్ యాజమాన్యం నిబంధనలకు నీళ్ళోదిలి ధనార్ధన ధ్యేయంగా వ్యవహరిస్తుండగా మామూళ్ల మత్తులో జోగుతున్న ఎక్సైజ్ శాఖ పట్టించుకోకపోవడంతో లా అండ్ ఆర్డర్ దెబ్బ తినడంతో పాటు వ్యక్తుల ప్రాణాలకు కూడా అపాయం కలిగే పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా మామూళ్ల మత్తు నుండి ఎక్సైజ్ అధికారులు బయటకు రావాలని విధులు నిర్వర్తించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ఘనంగా కార్తీక వన భోజన మహోత్సవం

**గరిడేపల్లి,నవంబర్ 02(ప్రజా జ్యోతి):**

గరిడేపల్లి మండల కేంద్రంలో ఆదివారం మేకపోతుల కుటుంబాల ఆధ్వర్యంలో కార్తీక మాసం సందర్భంగా వనభోజన కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా జరుపుకున్నారు.వనం మహోత్సవం సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రతి ఒక్కరు క్రీడా పోటీలతో, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఆటల పోటీలలో గెలుపొందిన ప్రతి ఒక్కరికి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో కుల పెద్దలు మహిళలు యువకులు,చిన్నారు లు తదితరులు పాల్గొన్నారు.



# కళాకారుడు గుంటి పిచ్చయ్యకు రంగస్థల సేవా సామ్రాట్ అవార్డు

**హైదరాబాద్ నవంబర్ 2 (ప్రజాజ్యోతి)**

ప్రముఖ నటుడు,కళాకారుడు,ఎన్టీఆర్ గెటప్ కి అచ్చుగుద్దేల అభినయించగల మారో ఎన్టీఆర్ గా గుర్తింపు పొందిన గుంటి పిచ్చయ్య ను సినీ నటులు గౌతమ్ రాజు టీవీ ఫిలిం యాక్టర్ శ్రీనివాస్ గుప్తా సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ నాంపల్లి హైదరాబాద్ నందు విశ్వ జనని ఫౌండేషన్ ఆధ్వర్యంలో నందమూరి తారక రామారావు కళావేదికలు విశ్వ జనని



ఫౌండేషన్ వార్షికోత్సవంలో భాగంగా అంగరంగ వైభవంగా నృత్య ప్రదర్శనలు సంగీత విభావరి తో అలరించిన కార్యక్రమంలో మిమిక్రీ సాంస్కృతి కార్యక్రమాల్లో భాగంగా మఠంపల్లి మండలం కేంద్రంలో చెందిన కళా ప్రపూర్ణ నట శ్రీ డాక్టర్ గుంటి పిచ్చయ్య ఎన్టీఆర్ వాక్చాతుర్యాన్ని తన స్వరంలో వినిపించి సభా వేదికను ఉర్రూతలూగించారు.చాణక్యుని ఏకపాత్రాభినయంలో జన రంజకం చేశారు.శ్రీకృష్ణదేవరాయల గెటప్ లో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసి అతిథుల చేత శహబాస్ అనిపించారు,అట్టహాసంగా జరిగిన ఈ కార్యక్రమంలో గుంటి పిచ్చయ్య మాటలతో, వేషధారణతో సభా ప్రాంగణం దద్దరిల్లింది ఈ సందర్భంగా డాక్టర్ గుంటి పిచ్చాయని కళా రంగ విశిష్ట సేవలను గుర్తించి అభినయ శిల్పి రంగస్థల సేవ సామ్రాట్ బిరుదులతో పాటుగా ప్రశంస పత్రం సీల్డ్ మరియు గోల్డ్ మెడల్ తో ప్రముఖుల సినీ నటులు గౌతమరాజు,టీవీ ఫిల్మ్ కళాకారుల ం శ్రీనివాస గుప్తా, డాక్టర్ గుంటి పిచ్చయ్యకు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో విశ్వజనని ఫౌండేషన్ చైర్మన్ బొగ్గవరపు బ్రహ్మానందం,తెలంగాణ ఆర్యవైశ్య చైర్మన్ కాలవ సుజాత,కొత్తయ్య,భక్తుల మురళి,కనుమూరి రాజ్యలక్ష్మి, జే సంజన రెడ్డి,సుజాత రెడ్డి, విజయ,రమణి,తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.ఈ అవార్డు రావడం పట్ల ప్రముఖ గాయకుడు బహుముఖ ప్రజ్ఞాశాలి స్వర శ్రీ డాక్టర్ పెట్లు కొండలరావు, ప్రముఖ మిమిక్రి కళాకారులు పాటల రచయిత లిరి సిస్ట్ లక్ష్మణ్,శరవణన్,యాదగిరి, అభినందించారు.

# విద్యుత్ షాక్ తో యువకుడు మృతి

**పెన్ పహాడ్ నవంబర్ 2(ప్రజా జ్యోతి):**

మండల పరిధిలోని ధూపహాడ్ గ్రామంలో విద్యుత్ షాక్ తో యువకుడు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది, పెన్ పహాడ్ పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ రాములు తెలిపిన వివరాల ప్రకారం దుపాడు గ్రామానికి చెందిన బిట్టు వీర భద్రయ్య చిన్నకుమారుడు అయిన బిట్టు అభివర్మ, వయస్సు:24 సం.లు అను అతను ఎలక్ట్రి షియన్ గా పనులు చేస్తుంటాడు ఈ రోజు ఉదయం దుపాడు గ్రామ శివారులో గల ట్రాన్స్ ఫార్మర్ లో ఫ్యుజ్ వైరు ను వేయుట కొరకు ఫ్యుజ్ వైర్ సరిచేస్తుండగా ప్రమాదవశాత్తు అభి వర్మ కు కరెంట్ షాక్ తగిలి మరణించినాడు అని మృతుడి తండ్రి బిట్టు వీర భద్రయ్య పిర్యాదు మేరకు ఏఎస్ఐ రాములు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్టు ఆయన తెలిపినారు.



# 40 ఏళ్ల తర్వాత కలిశారు

**గరిడేపల్లి,నవంబర్ 02,(ప్రజా జ్యోతి):**

సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కల్మల్ చెరువు గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1984-85 బ్యాచ్ 10వ తరగతి విద్యార్థుల సమ్మేళనం ఆదివారం స్కూలు ఆవరణలో సందడిగా,సరదాగా జరిగింది.40 సంవత్సరాల తరువాత ఒక్కటైన పూర్వ విద్యార్థులు తమ తరగతి గదులను సందర్శించి,నాటి సంగతులను గుర్తు చేసుకున్నారు.నాటి విద్యార్థులంతా ఒకచోట చేరి,వారు ఆడిన ఆటలను చేసిన చిలిపి పనులను గుర్తు చేసుకున్నారు.నేటి స్థితిగతులను ఒకరినొకరు అడిగి తెలుసుకుని ఆనందంగా గడిపారు.తమకు విద్యాబుద్ధులు నేర్పి సమాజంలో ఉన్నతంగా ఎదిగేలా తీర్చిదిద్దిన అధ్యాపకులను ఘనంగా సన్మానించారు. నాటి విద్యార్థులంతా వివిధ రంగాలలో ఉన్నత స్థితిలో ఉండటం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.ఆటపాటలతో సరదాగా సందడి చేశారు.అధ్యాపకులు నారాయణరెడ్డి,పి .వీరబాబు,విజయ



కుమారి నీ ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు 60 మంది పాల్గొనడం జరిగిందన్నారు.

# నాగార్జునసాగర్ లో ఎల్ఐసి డివిజన్ కౌన్సిల్ సమావేశం

## స్టాలిన్ బాబు,సోమయ్య కు సభ ఘన నివాళులు

## ప్రజా సమస్య ఏజెంట్ల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తాం

## ఆల్ ఇండియా సెక్రటరీ జనరల్ మార్కొండయ్య

**నాగార్జునసాగర్ నవంబర్ 2 (ప్రజా జ్యోతి)**

స్టాలిన్ బాబు ఏజెంట్స్ సమస్యలు ప్రజాసమస్యల పరిష్కారం కొరకు జనంలో నాడయాడిన వ్యక్తిఅని ఆల్ ఇండియా సెక్రటరీ జనరల్ మార్కొండయ్య పేర్కొన్నారు.ఆదివారం నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీ ప్రాజెక్టు ఆఫీస్ నందు ఆల్ ఇండియా డివిజన్ ప్రెసిడెంట్ నిమ్మగడ్డ వెంకటేశ్వర రావు అధ్యక్షతన ఎల్ఐసి లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా మచిలీపట్నం డివిజన్ కౌన్సిల్ ఈసి సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా దివంగత నాయకులు స్టాలిన్ బాబు,సోమయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి సభ గణ నివాళులు అర్పించారు,అనంతరం దేశావ్యాప్తంగా ఉన్న యూనియన్ సమస్యలు కమిషన్ తగ్గింపు బ్రాంచిలలో సిబ్బంది కొరత,వివిధ బ్రాంచ్ లలో కొనసాగుతున్న నియంతృత్వ పోకడలను యూనియన్ సమూలంగా ఎదుర్కోవాలని యూనియన్ నాయకులు పేర్కొన్నారు.తీర్ గ్రాట్యూటీ పెంపు,గ్రూప్ ఇన్సూరెన్స్ పెంపు,స్థానిక బ్రాంచ్ సమస్యలు పరిష్కారం,వంటి అంశాలపై చర్చించారు, ఇకనుంచి ఏజెంట్లకు గాని ప్రజలకు గాని ఎలాంటి సమస్యలు ఉన్న యూనియన్ పరిష్కరించేందుకు సిద్ధంగా ఉందని యూనియన్ నాయకులు వెల్లడించారు,ఈ సందర్భంగా ఆల్ ఇండియా జనరల్ సెక్రెటరీ మార్కొండయ్య మాట్లాడుతూ స్టాలిన్ బాబు ఏజెంట్స్ సమస్యలు ప్రజాసమస్యల పరిష్కారం కొరకు నిరంతరం జనంలో నాడయాడిన గొప్ప మహనీయులు అని అన్నారు,ఏజెంట్ సమస్యలు ప్రజా సమస్యలు పరిష్కరించే దిశగా యూనియన్ అడుగులు వేస్తుందని ఆయన పేర్కొన్నారు, ఈ సందర్భంగా నల్గొండ నాయకులు వెంకటరెడ్డి మాట్లాడుతూ పెండింగ్ సమస్యలు పై నాయకుల నిరంతర పోరాటం కొనసాగుతునె ఉంటుంది పాలసీ దారులకు బెనిఫిట్ పెంచకుండా,ఏజెంట్స్ కమిషన్ తగ్గించి,కార్పొరేషన్ లాభాలను వెల్లడిస్తుండడం సరికాదు,కానీ ఏజెంట్స్ సేకరించే డబ్బులు కార్పొరేషన్ సేవకార్యక్రమాలకు కోట్లు ఖర్చు పెట్టి ఏజెంట్లను ఎండగట్టె పరిణామం సరికాదని ఆయన పేర్కొన్నారు,ఈకార్యక్రమానికి వైస్ ప్రెసిడెంట్ నాగేశ్వరావు,జోనల్ ప్రెసిడెంట్ వేణుగోపాల్ రెడ్డి,డివిజన్ జనరల్ సెక్రటరీ రవీంద్ర రెడ్డి,డివిజన్ జనరల్ కోశాధికారి జగన్నాధం,డివిజన్ రెసిడెన్సీ




సెక్రటరీ రఘు,ఆల్ ఇండియా ఈసి మెంబెర్ రామచంద్ర రావు,డివిజన్ వైస్ ప్రెసిడెంట్ అలిమియా,డివిజన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మరుతి,గుంటూరు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీనివాసరెడ్డి,మరియు ఈజె ప్రకాష్ గురజాల అధ్యక్షులు మునీశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ కార్యక్రమం లో అన్నీ బ్రాంచ్ నాయకులు ఏజెంట్లు పాల్గొన్నారు

